క్రైస్తవుని అభివృద్ధి తరగతులు

*Christian Growth Seminar*

# ఆత్మఫలము

**FRUIT OF SPIRIT**

క్రీస్తునందు సంపూర్ణులగుట

**Maturing in Christ**


ఉపదేశములు : **డేమన్ విన్సెంట్**

Presenter : Damon Vincent

అనువాదకులు : **ఎస్. విజయప్రకాష్**

Interpreter : S. Vijaya Prakash




## విషయసూచిక


1. పరిచయము . . . . . . . . iii
2. కృతజ్ఞతలు . . . . . . . . iii
3. ముఖచిత్రము . . . . . . . . iv
4. ఉపోద్ఘాతము . . . . . . . . 1
5. ప్రేమ . . . . . . . . 7
6. సంతోషము . . . . . . . . 10
7. సమాధానము . . . . . . . . 12
8. దీర్ఘశాంతము . . . . . . . . 14
9. దయాళుత్వము . . . . . . . . 16
10. మంచితనము . . . . . . . . 17
11. విశ్వాస్యత . . . . . . . . 18
12. సాత్వికము . . . . . . . . 20
13. ఆశానిగ్రహము . . . . . . . . 21
14. అభ్యాస ప్రశ్నలు . . . . . . . . 24
15. బిబ్లియోగ్రఫీ . . . . . . . . 33


## క్రైస్తవుని అభివృద్ధి తరగతుల అంశములు

| | | |
|---|---|---|
| సంఘ నాయకత్వము | : | దేవుని ప్రజలను నడిపించుట |
| కొండమీద ప్రసంగము | : | క్రైస్తవుని నైతిక విలువల చట్టము |
| దేవుని కాపుదల | : | ఎట్లు దేవుడు తన ప్రజలను కాయును |
| వ్యక్తిగత పరిచర్య | : | మనుష్యులను పట్టు జాలరులగుట |
| బైబిలు పఠనము | : | బైబిలు పఠించుటలో సృజనాత్మక పద్ధతులు |
| యేసును యెరుగుట | : | క్రీస్తుయొక్క పని మరియు సందేశము |
| ప్రార్థనాపరులు | : | దేవునిని ప్రార్థనలో దర్శించుట |
| క్రొత్తనిబంధన సంఘము | : | నేటి క్రీస్తు శరీరము |
| కృతజ్ఞతలు చెల్లించుట | : | కృతజ్ఞత చూపుటలో అభివృద్ధి చెందుట |
| ఆత్మఫలము | : | క్రీస్తునందు పరిపూర్ణులగుట |

# ఆత్మఫలము ఉపోద్ఘాతము

## శరీరము మరియు ఆత్మ

### పౌలు బోధించిన సందర్భము :

పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక ఎక్కువగా అన్యులనుండి క్రైస్తవులయిన గలతియ సంఘములను ఉద్దేశించి వ్రాసెను (గలతి. 4:8). గలతియ ప్రాంతములో బాల్యదశలో వున్న సంఘములు, విగ్రహారాధన యను మహాసముద్రములో చిన్న విశ్వాసద్వీపము వలె నున్నవి. అంతకంటే ఎక్కువగా, వారి మధ్యన వున్న పూర్వపు యూదులు, క్రైస్తవ విశ్వాసముతో పాటుగా మోషే ధర్మశాస్త్రమును తప్పక గైకొనవలెనని వారికి బోధించుచున్నారు. పౌలు ఈ అనేక స్థానిక సంఘములను సందర్శించెను మరియు వాటిలో అనేకము పౌలు ప్రారంభించెను. యూదా మతబోధకులు మరియు విగ్రహారాధికుల ఒత్తిడి క్రింద గలతియలోవున్న క్రైస్తవులు క్రీస్తునందలి తమ విశ్వాసమును కొనసాగించుట కష్టతరమైయుండునని పౌలుకు తెలియును (గలతీ. 4:8–11). అప్పటికే కొందరు అబద్ధ బోధను అనుసరించుచుండిరి మరియు విశ్వాసములోనుండి తొలగిపోయిరి అని పౌలు అప్రమత్తము చెందెను (గలతీ. 1:6). గలతీయులకు వ్రాసిన పత్రిక ఐదవ అధ్యాయములో పౌలు యొక్క బోధ, "శరీరక్రియలు"గా మాత్రమే చెప్పబడు లక్షణములు గల జీవిత విధానము గల ప్రజలమధ్య క్రైస్తవులుగా జీవించుటకు కృషిచేయుచున్న సహోదరులకు వ్రాసెను. పౌలు తన సహోదరులను లోకము నుండి కాపాడుకొనవలెనని మరియు క్రీస్తుకొరకు జీవించవలెనని హెచ్చరించుటకు వ్రాసెను.

క్రీస్తు మనలను ధర్మశాస్త్రము నుండి విడుదల చేసి స్వతంత్రులుగా చేసెనని గలతీయులకు పౌలు చెప్పుచున్నాడు (గలతీ. 5:1). అయితే ఈ స్వాతంత్ర్యమును శరీరక్రియలలో పాల్గొనుటకు వారు ఉపయోగించుకొనరాదు (గలతీ. 5:13). ఆత్మయందు వారు నడచినట్లయితే, వారు శరీర ఆశలయందు సంతోషించరు (గలతీ. 5:16). అప్పుడు పౌలు శరీరమునకు మరియు ఆత్మకు మధ్యగల గొప్ప పోరాటమును వివరించెను మరియు ఆత్మచే నడిపించబడవలెనని సహోదరులను వేడుకొనెను (గలతీ. 5:18).

### ఆత్మకొరకైన పోరాటము

శరీరము మరియు ఆత్మ ఒకదానితో ఒకటి పోరాడుచున్నవి (గలతి. 5:17). శరీరానుసారముగా జీవించవలెనా లేక ఆత్మానుసారముగా జీవించవలెనా అను ఈ రెండు నడవడికల మధ్య ఎంపిక చేసుకొనువారైయున్న క్రైస్తవుల ఆత్మల కొరకు పోరాడు ఇద్దరు శత్రువుల వలెనున్నారు. సరియైన ఎంపికను చేసుకొనుటలో మనకు సహాయముచేయుటకు, శరీర క్రియలను మరియు ఆత్మఫలములకు మధ్య అనేక వైరుధ్యములను పౌలు తెలియజేసెను. 1) శరీరము మరియు ఆత్మ ప్రాథమికముగా ఒకదానితోఒకటి వ్యతిరేకమైయున్నవి మరియు వేరువేరైన కోరికలకు నడిపించును (గలతీ. 5:17). 2) శరీరక్రియలు శారీరక కోరికలను తృప్తిపరచుకొనుటకు శారీరక శక్తితో తీర్చుకొనబడును; ఆత్మచే నడిపించబడువారిచే ఆత్మఫలము ఫలించును (గలతీ. 5:18) మరియు క్రీస్తునందలి క్రొత్త గుర్తింపు ఫలితంగా వచ్చును. 3) శరీరక్రియలు శరీరస్వభావము ద్వారా తీర్చుకొనబడును, అయితే దైవస్వభావముతో పాల్గొను వారందరియొక్క ఫలము ఆత్మఫలమైయున్నది (2పేతురు 1:4). 4) శరీరక్రియలు చేయువారు దేవునిరాజ్యమును స్వతంత్రించుకొనరు (గలతీ. 2:21), అయితే విశ్వాసముచే ఆత్మయందు నడచువారందరికి పరలోకము వాగ్దానముచేయబడెను (ప్రకటన 2:10)

### మన కొరకైన దేవుని ప్రణాళిక

భూమిపైన తన పనిని గూర్చి యేసు చెప్పెను : "జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితిని" (యోహాను 10:10). ఈ భూమిపైన క్రైస్తవ శిష్యత్వము యొక్క ప్రయోజనమును గూర్చి మరియు అంతిమముగా పరలోకమునందలి నిత్యజీవము యొక్క ఆశీర్వాదమును గూర్చి యేసు మాట్లాడుచున్నాడనునది స్పష్టమైయున్నది. ఆయన కొండమీద ప్రసంగమునందు, ఆత్మసంబంధమైన నియమములను ఆధారము చేసుకొని, మానవత్వము, దయ, శాంతి మరియు ప్రేమతో కలిపి, క్రైస్తవ వ్యక్తిత్వము యొక్క స్వభావమును యేసు నిర్వచించెను (మత్తయి 5:3:12). యేసుక్రీస్తు ప్రకారము, ఈ



నియమములచే నడపించబడు క్రైస్తవుల యొక్క జీవితములు, మానవాళిపై ఆత్మసంబంధమైన మంచి ప్రభావమును కలిగియుండును, అప్పుడు వారు "ఈ లోకమునకు వెలుగు మరియు ఉప్పు" అగుదురు (మత్తయి 5:13–16).

### మానవుల యొక్క సమస్య : పాపము

అయితే, క్రైస్తవ్యము యొక్క ప్రయోజనములను ప్రతిఒక్కరు చూచి మరియు పరలోకమునకు ఆయనను వెంబడింతురని యేసు భావించలేదు. అయితే వాస్తవానికి, ప్రసంగములో నాశనమునకు పోవు మార్గమందు అనేకులు కలరని ఆయన ప్రకటించెను (మత్తయి 7:13–14). "మానవునియొక్క ఆత్మ యుద్ధరంగము" అని మానవ అనుభవమే మనకు బోధించును (బార్‌క్లె). పౌలు ఈలాగు వివరించెను, శరీరము మరియు ఆత్మ అను రెండు పరస్పర విరుద్ధమైన వాటిమధ్య యుద్ధరంగము. "శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా అపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి" (గలతీ. 5:17). రోమాలోవున్న సంఘమునకు పౌలు ఈలాగు వ్రాసెను, "కాబట్టి మేలు చేయగోరు నాకు కీడుచేయుట కలుగుచున్నదను ఒక నియమము నాకు కనబడుచున్నది. అంతరంగ పురుషుని బట్టి దేవుని ధర్మశాస్త్రమునందు నేను ఆనందించుచున్నాను గాని వేరొక నియమము నా అవయవములలో ఉన్నట్టు నాకు కనబడుచున్నది. అది నా మనస్సునందున్న ధర్మశాస్త్రముతో పోరాడుచు నా అవయవములలోనున్న పాప నియమమునకు నన్ను చెరపట్టి లోపరచుకొను చున్నది" (రోమా 7:21–23). ప్రతి మానవునిలోవున్న మంచి చెడు శక్తుల మధ్యనున్న ఈ పోరాటమును గూర్చి అన్ని కాలములలోవున్న తత్వవేత్తలు మరియు వేదాంతులచే వివరించబడెను. పౌలు కంటే ఎంతోముందు గానే, రోమా తత్వవేత్త మరియు రాజనీతిజ్ఞుడుయైన సెనేకా (Seneca) ఈలాగు వ్రాసెను, "మానవుడు ఒకే సమయములో ప్రేమించుట మరియు ద్వేషించుట అను గుణములను కలిగియున్నాడు."

### పాపమునకు మూలము : శరీరానుసారముగ నడచుకొనుట :

ఈ పోరాటమునకు మూలము యేమైయున్నది, మరియు ఎందుకు ఈ చెడుశక్తి అంతబలమైయున్నది? మానవుడు ప్రాథమికమైన రెండు భాగములను కలిగియున్నాడని పురాతన కాలము నుండి భావించబడుచుండెను : భౌతిక శరీరము మరియు ఆత్మ, ఈ ఆత్మ మానవ ఆలోచనలు మరియు భావోద్రేకములకు స్థానమైయున్న జీవము యొక్క శక్తిని కలిగియున్నది. స్వేచ్ఛను కోరుకొనుచున్న మానవుని యొక్క ఆత్మ ఈ శరీరమును ఒక ఖైదుగా చూడబడుచున్నది, ఎందుకనగా ఈ శరీరము చెడు మరియు నాశనకరమైన శక్తిని కలిగియున్నది. ఇది ప్రతి ఒక్క మానవ మంచిని చేయు ఉత్ప్రేరకమునకు వ్యతిరేకముగా పనిచేయును.

పాతనిబంధన మరియు సువార్తలు జంతువు మరియు మానవ జీవితము యొక్క నిర్మాణమును గూర్చి ఒకే విధముగా చూచుచున్నవి. మానవుడు రెండు భాగములను కలిగియున్నాడు. ఒక భాగము భౌతికము (శరీరము) మరియు మరియొక భాగము ఆత్మసంబంధమైనది (ఆత్మ). మానవుడు, "జీవాత్మ"గా సృష్టించబడెను (ఆది. 2:7). ఆత్మ శరీరమును నియంత్రించు శక్తిగల జీవమైయున్నది మరియు ఆలోచించగల సమర్థత గలది. అది హృదయం కలది (అందులో మనస్సాక్షి కూడా వుండును), నిర్ణయాధికారము మరియు భావోద్రేకములు కలది. ఈ శరీరము మానవుని యొక్క బాహ్యమునకు కనిపించు మరియు స్పర్శించు మరియు పదార్థమైయున్నది. ఈ భౌతిక ఆకారము మరణమునందు విడిచిపెట్టునట్టి కేవలము గుడారమైయున్నది. అసలైన వ్యక్తి మరణము తరువాత కూడా మానవునిలోని భాగమైయున్నాడు.

ఈ శరీరము పాప సృష్టియైయున్నదని బైబిలు బోధించుటలేదని మనము అర్థము చేసుకోవలెను. ఈ శరీరము పాపమైయున్నదని మరియు ఈ లోకసంబంధమైన ప్రతి శోధనకు మూలమైయున్నదని అన్యులు విశ్వసిస్తారనునది వాస్తవము. ఈ భౌతిక శరీరముచే ఆత్మ కల్మషమై పోయినదని భావింతురు. మరియు ఒకడు అంతిమ జ్ఞానమును, వాస్తవమును, మరియు సత్యమును సంపాదించగలుగునట్లు మరణము ఈ శరీరము నుండి విడుదలగా చూతురు. క్రైస్తవయుగమునందు, "శరీరమునకు మరియు ఆత్మకు" మధ్యగల

విశ్వాసులకు దేవుడు అనుగ్రహించు పరిశుద్ధాత్మ దేవునితో రక్షించబడిన స్థానములో వారిని పెట్టును మరియు ఆయనతో సంభాషించునట్లు అనుమతించును.

మనము యేసుక్రీస్తును మన ప్రభువు మరియు రక్షకుడుగా అంగీకరించినప్పుడు, బాప్తీస్మములో ధరించుకొన్నప్పుడు, మార్పుచెందుచునుండు మరియు సంపూర్ణత చెందుచునుండు జీవితకాలపు ప్రక్రియను మనము ప్రారంభించితిమి. ఈ ప్రక్రియను వివరిస్తూ, యేసు ఈలాగు చెప్పెను, మనము "ఇరుకుద్వారము" గుండా ప్రవేశించుచున్నాము మరియు "ఇరుకు మార్గము"లో ప్రయాణించుచున్నాము (మత్తయి 7:13-14). ఈ భూమిమీద మన జీవితము దేవునితో మనము నిత్యజీవము కలిగియుండుట కొరకైన సిద్ధపాటైయున్నది. ఎందుచేతననగా, మనము ఆత్మీయ లోకములో నిత్యము జీవింతుము, మనము ఈ యొక్క జీవితములో భౌతిక జీవితము నుండి ఆత్మసంబంధమైన జీవిగా రూపాంతరము చెందుటను ప్రారంభించ వలెను. మనము నీతియు యదార్థమైన భక్తియు గలవారై, దేవుని పోలికగా సృష్టించబడిన "నవీన స్వభావము" ధరించుకొనవలెనని పౌలు చెప్పెను (ఎఫెస్సీ. 4:24).

ఈ "నవీన స్వభావము" నూతనమైన రీతిలో ఆలోచించుట యొక్క ఫలితముగా వచ్చునదైయున్నది, దీనిని పౌలు మనస్సు మారి నూతనమగుట అని వివరించెను (రోమా 12:2). ఇది జరుగునట్లు, మనము ఈ లోకసంబంధమైన కోరికలపైనున్న మన దృష్టిని దేవుని వైపు మార్చుకొనుటను తెలియజేయు ఆత్మసంబంధమైన రూపాంతరము చెందవలెను లేదా మార్పు చెందవలెను (1యోహాను 2:15-17). భౌతిక సంబంధమైన పరిపక్వత చెందు ప్రక్రియ ద్వారా మానవుల పసిపిల్లలు పెద్దవారిగా ఏలాగు మార్పు చెందుచున్నారో, ఆలాగే మన ఆత్మసంబంధమైన మార్పు మనము "సంపూర్ణులుగా" అగునట్లు చేయును మరియు "క్రీస్తు శిరస్సైయున్న ఆయన శరీరమునందు ఎదుగునట్లు" చేయును (ఎఫెస్సీ. 4:13-16). మనమందరము, "మహిమ నుండి అధికమహిమను పొందుచు, ప్రభువగు ఆత్మచేత దేవుని యొక్క పోలికగ మార్పు చెందుదము" (2కొరింథీ. 3:18).

ఈలోకసంబంధమైన జీవితము నుండి ఆత్మసంబంధమైన జీవిగా క్రైస్తవుడు మార్పు చెందుట, వ్యక్తిత్వము మరియు జీవనశైలిలో మార్పుతో ప్రారంభమగుచుండును. ఈలోకమును మరియు మన స్థానమును విభిన్నమైన కోణంలో మనము చూతుము. క్రీస్తుతో మన యొక్క నూతన సంబంధము మనచుట్టు వున్న అనేక ప్రజలతో గల మన సంబంధములలో మార్పు తీసుకొని వచ్చుటకు నడిపించును. మనము మనయొక్క అలవాట్ల విషయంలో మరియు పరిచయస్థుల విషయములో ఒక క్రొత్తదనము చేసుకొంటాము మరియు దేవుని ప్రజలకు మరియు ఈలోకసంబంధమైన ప్రజలకు మధ్యగల వ్యత్యాసమును చేయగలరు. ఈ మార్పుకు గల మూలమును పౌలు గలతి 5:16లో చెప్పెను : "ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు."

మన సొంత మానవ ప్రయత్నములు దేవుని స్వరూపములోనికి మనలను మార్పుచేయగల శక్తిని కలిగియుండలేవని మనము గ్రహించుకొనవలెను. యేసు చెప్పెను, "నాకు వేరుగా వుండి మీరేమి చేయలేరు, (యోహాను 15:5). మనయొక్క ఆత్మసంబంధమైన మార్పు మనలో వుండి పనిచేయుచున్న పరిశుద్ధాత్మ ద్వారా దేవుని యొక్క శక్తి ద్వారా మాత్రమే సంభవించును. మనము "ప్రభువు యొక్క మహాశక్తినిబట్టి ఆయనయందు బలవంతులై యుండుడి" (ఎఫెస్సీ. 6:10), మరియు ఆయనయొక్క శక్తిద్వారా మాత్రమే మనము విజయము సాధించగలము.

### మన ఆత్మసంబంధమైన అభివృద్ధి యొక్క కొలత

మన క్రైస్తవ జీవిత ప్రయాణములో, మనయొక్క మార్గపుదిశను మరియు పురోగతిని తెలియజేయుటకు మార్గము గుండా గురుతులు మరియు సూచికలు కలిగియుండుట సహాయము చేయును. అయితే మనము మార్పుచెందాము అని మనకు ఎట్లు తెలియును, అది మనము క్రైస్తవులుగా పరిపూర్ణులగుచున్నాము మరియు ఆత్మసంబంధమైన జీవితమును జీవించుచున్నాము? యేసు ఈలాగు చెప్పెనని మనము యెరుగుదుము, "దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెను" (యోహాను 4:24). అయితే, దేవుని యొక్క పరిశుద్ధతను గూర్చి మనము ఒక్కటి చేపట్టాము అని తెలియజేయుచున్నది యేది (హెబ్రీ 12:10,14)? మరియు క్రీస్తు నందు మనము పరిపూర్ణులుగా





రూపొందుచున్నామనుటకు గురుతు యేది (ఎఫెస్సీ. 4:15)? మనము పరిశుద్ధాత్మను దుఃఖపరచుటలేదు అని (ఎఫెస్సీ. 4:30), పరిశుద్ధాత్మను ఆర్పుటలేదు అని (1థెస్స. 5:19), లేదా పరిశుద్ధాత్మను అవమానపరచుటలేదు అని (హెబ్రీ 10:29) మనకు యేలాగు తెలియును? యేసు కొండమీద ప్రసంగమునందు ఒక ప్రామాణికమును పరిచయము చేసెను, ఈ ప్రామాణికము ఏవ్యక్తి యొక్క ఆత్మసంబంధమైన స్థాయిని, అది మంచిదైనను చెడ్డదైనను నిర్ణయించుటకు ఉపయోగించబడును. యేసు తన శ్రోతలకు ఈలాగు సెలవిచ్చెను, తేలికగా నిజమైన మరియు అబద్ధ ప్రవక్తల మధ్యగల వ్యత్యాసమును గుర్తించుటకు సుళువైన పద్ధతిని చెప్పెను : "వారి ఫలముల వలన వారిని తెలసికొందురు" (మత్తయి 7:16). మనయొక్క క్రైస్తవ అభివృద్ధిని కొలచుకొనుటకు ఈ పద్ధతిని దేవుడు ఉపయోగించుచున్నాడు. మనయొక్క ఆత్మసంబంధమైన పరిపూర్ణత మరియు పరిశుద్ధత మనము ఫలించు ఆత్మసంబంధమైన ఫలమును తెలియజేయబడును. మనము పరిశుద్ధాత్మ ఫలమును ఫలించకపోయినట్లయితే, దేవుడు మననుండి ఆశించిన కొలతను మనము సాధించలేదు..

### ఫలము యొక్క ప్రాముఖ్యత : "వారియొక్క ఫలమును బట్టి వారిని తెలిసికొందురు" (మత్తయి 7:20)

ప్రకృతిలోని ఫలము (భూమినుండి వచ్చు ఫలము) పెరిగిన మొక్క ఉత్పత్తియైయున్నది, అది మానవులు లేదా జంతువులకు ఉపయోగమైయున్నది. యాపిల్‌పండ్లు, అరటిపండ్లు, మామిడిపండ్లు మరియు కొబ్బరికాయలు, ఈ రకమైన పండ్లు ఆహారముగా స్వీకరించబడును. ఎక్కువగా ప్రకృతి ఫలములన్నింటిలోను విత్తనములు వుండును, వాటిని విత్తినప్పుడు అటువంటి ఫలములనే మరికొన్నింటిని ఉత్పత్తి చేయును. ఒక్క ఫలము నుండి విత్తనములతో ఒక అడవి తయారగును.

అలంకారికముగా చెప్పబడిన ఫలము పని, తర్ఫీదు మరియు అలవాట్ల యొక్క ఎటువంటి ఉత్పత్తి లేదా ఫలితమైయున్నది. ఈ విధముగా ఆలోచించినట్లయిన, మానవుని యొక్క ఆలోచన మరియు క్రియల యొక్క పర్యవసానమైయున్నది లేదా ఫలితమైయున్నది. మన హృదయములకు మరియు మన మనస్సులకు మధ్యగల సంబంధము యేసుచే ధృడపరచబడెను, దానియందు మన క్రియలు రూపొందును. మత్తయి 15:19 నందు ఆయన ఈలాగు చెప్పెను, "దురాలోచనలు నరహత్యలు వ్యభిచారములు వేశ్యాగమనములు దొంగతనములు అబద్ధ సాక్ష్యములు దేవదూషణలు హృదయములోనుండియే వచ్చును." నరహత్య క్రియారూపకము దాల్చకముందు ఒక ఆలోచనయైయున్నది. దొంగతనము క్రియారూపముగా రూపాంతరము దాల్చకముందు ఒక ఆలోచనగా ప్రారంభమగును. మానవులు చేసిన పని ద్వారా వారి హృదయములు యొక్క స్థితి తెలియును. మనము యేమైతే ఆలోచిస్తామో మనము దానినే చేతుము మరియు ఆలాగే అవుదుము. సొలొమోను తేలికగా ఈలాగు చెప్పెను : ఒకడు ఏలాగయితే తన హృదములో ఆలోచిస్తాడో, ఆవిధముగానే అతడు వుండును (సామెతలు 23:7).

శరీరసంబంధమైన ఫలములను పౌలు "శరీరక్రియలు" అని వివరించెను, అవి "శరీర సంబంధమైన కోరికల"చే రూపొందెను (గలతి. 5:16-17). మనము "పాపస్వభావముచే నియంత్రించబడినప్పుడు" (రోమా 7:4-6) మనము "మరణసంబందమైన ఫలమును ఫలింతుము". మనము "ఆత్మసంబంధమైన నూతనమైన పద్ధతిలో సేవించినప్పుడు", మనము "దేవునికి ఫలము ఫలింతుము". స్పష్టముగా, విభిన్నమైన హృదయ పరిస్థితులు విభిన్నరకములైన ఫలములను ఫలించుటకు దారితీయును.

ఆత్మసంబంధమైన ఫలము ఆత్మసంబంధమైన ఆలోచనలు మరియు క్రియల యొక్క ఫలితమైయున్నది. మనము "ఆత్మఫలము"ను ఫలించవలెననునది (గలతీ. 5:22), "నీతిఫలము"ను ఫలించవలెననునది (ఫిలిప్పీ. 1:11), "నీతియను సమాధానకరమైన ఫలము"ను ఫలించవలెననునది, మరియు "వెలుగు ఫలము" ఫలించవలెననునది దేవుని యొక్క ఆశయైయున్నది. పౌలు ఈలాగు వ్రాసెను, "క్రీస్తు యేసునందు జీవమునిచ్చు ఆత్మయొక్క నియమము పాపమరణముల నియమము నుండి నన్ను విడిపించెను" (రోమా 8:2). పౌలు ఈలాగు వ్రాయుటచే ఆత్మసంబంధమైన ఆలోచన అను అభిప్రాయమును క్లుప్తముగా చెప్పెను, "మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతయైనను, మెప్పైనను ఉండినయెడల, ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటిమీద ధ్యానముంచుకొనుడి." (ఫిలిప్పీ. 4:8).

"ప్రేమ దీర్ఘకాలము సహించును" : ఓర్పు ఆత్మఫలము యొక్క అంశమైయున్నది. ఎఫెస్సీ. 4:2-3 ఈలాగు చెప్పెను, "ప్రేమతో ఒకనినొకడు సహించుచు.... దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను, సాత్వికముతోను నడచుకొనవలెను."

"ప్రేమ దయ చూపించును". ఆత్మఫలము యొక్క మరొక అంశము దయాళుత్వము.

"ప్రేమ మత్సరపడదు, ప్రేమ డంబముగా ప్రవర్తింపదు, అది ఉప్పొంగదు". (ఈ భావములో, ప్రేమ మంచితనముతో, సాత్వికముతో కలిపి, సంబంధము కలిగియున్నది). ప్రేమకు గొప్ప ఉదాహరణ యేసుక్రీస్తైయున్నాడు, ఎందుచేతననగా "మరణము పొందునంతగా విధేయత చూపినవాడై తన్నుతాను తగ్గించుకొనెను" (ఫిలిప్పీ. 2:8).

"ప్రేమ అమర్యాదగా నడువదు, స్వప్రయోజనమును విచారించుకొనదు, త్వరగా కోపపడదు." ఆత్మఫలము యొక్క మరొక అంశము ఆశానిగ్రహము. అవి దయాళుత్వము, మంచితనము మరియు సమాధానము.

"అపకారమును మనస్సులో ఉంచుకొనదు." దేవుడు మన తప్పిదములను తుడచివేయును (కీర్తన 51:1, 103:12); అదేవిధముగా, ఇతరులు మనపట్ల చేసిన తప్పిదములను మనము మర్చిపోవలసిన అవసరతయున్నది.

"దుర్నీతి విషయమై సంతోషపడక సత్యమునందు సంతోషించును". ప్రేమ కలిగి సత్యము చెప్పుచు క్రీస్తువలె ఉండుటకు, మనమన్ని విషయములలో ఎదుగుదము, ఆయన శిరస్సయి యున్నాడు" (ఎఫెస్సీ. 4:15).

"అన్నిటిని తాళుకొనును, అన్నిటిని నమ్మును, అన్నిటిని నిరీక్షించును, అన్నిటిని ఓర్చును, ప్రేమ శాశ్వతకాలముండును". విశ్వాస్యత ఆత్మఫలము యొక్క మరియొక అంశమైయున్నది. "దేవుని ప్రేమ శాశ్వతకాలముండును" (కీర్తన 106:1, 118:1, 130:7, 136; విలాప 3:22-23). "యెహోవాయందు భయభక్తులు గలవారిమీద ఆయన కృప యుగయుగములు నిలచును" (కీర్తన 103:17-18). దేవుని ప్రేమ విఫలము చెందదు. మనము ఆయనవలె వుండగోరినట్లయితే, మన ప్రేమ శాశ్వతకాలముండవలెను, విఫలము చెందరాదు. మనము ప్రేమించు వారిపట్ల ఎల్లప్పుడు వుండవలెను.

**బి) మరికొన్ని లేఖనములు.**

ప్రేమ యదార్థమైనది. "ప్రేమ నిష్కపటమైనదై యుండవలెను" (రోమా 12:9; 2కొరింథీ 6:6 కూడ చూడుము). యదార్థత అనగా నటన, వేషధారణలేనిది, మాయమర్మములేనిది లేదా మోసంలేనిది; "నీవు ఏమైతే చూస్తున్నావో, దానినే నీవు పొందుదువు".

ప్రేమ క్షేమాభివృద్ధి కలుగజేయును. "జ్ఞానము ఉప్పొంగజేయును గాని ప్రేమ క్షేమాభివృద్ధి కలుగజేయును" (1కొరింథీ. 8:1). లేఖనము అనేకమారులు క్షేమాభివృద్ధి చెందవలసిన, ఒకరికొకరు కట్టబడవలసిన ప్రాముఖ్యతను గూర్చి నొక్కి గట్టిగా చెప్పెను. "యొకనినొకడు ఆదరించి, యొకనినొకడు క్షేమాభివృద్ధి కలుగజేయుడి" (1థెస్స. 5:11). "కాబట్టి సమాధానమును, పరస్పర క్షేమాభివృద్ధిని కలుగజేయు వాటినే ఆశక్తితో అనుసరింతుము" (రోమా 14:19); "ప్రతిదినము ఒకనికొకడు బుద్ధి చెప్పుకొనుడి" (హెబ్రీ 3:13). "సంఘమునకు క్షేమాభివృద్ధి కలుగజేయు వరములయందు విస్తరించుడి" (1కొరింథీ. 14:12; 1కొరింథీ. 14:3-4, 26 కూడా చూడుము).

ప్రేమ ఐక్యత కలిగించును. "ప్రేమయందు అతుకబడి, సంపూర్ణ గ్రహింపులయొక్క సకలైశ్వర్యము కలిగినవారై, దేవుని మర్మమైయున్న క్రీస్తును, స్పష్టముగా తెలిసికొన్నవారై, తమ హృదయములలో ఆదరణ పొందవలెనని వారందరికొరకు పోరాడుచున్నాను" (కొలస్సీ. 2:2). "మీరు ఏక మనస్సులగునట్లుగా





ఏకప్రేమ కలిగి యేకభావము గలవారుగా ఉండి, ఒక్క దానియందే మనస్సుంచుచు నా సంతోషమును సంపూర్ణము చేయుడి" (ఫిలిప్పీ. 2:2).

ప్రేమ భయపడదు. "ప్రేమలో భయముండదు, అంతేకాదు, పరిపూర్ణ ప్రేమ భయమును వెళ్లగొట్టును" (1యోహాను 4:18). "దేవుడు మనకు శక్తియు, ప్రేమయు, ఇంద్రియ నిగ్రహములు గల ఆత్మనే యిచ్చెను గాని పిరికితనము గల ఆత్మనియ్యలేదు" (2తిమోతి 1:17). ప్రేమకు మరియు ఆశానిగ్రహమునకు మధ్యగల సంబంధమును గమనింపుము.

**6. ప్రేమ తనకుతాను క్రియయందు వెల్లడిచేయును.** 1యోహాను 3:18 ఈలాగు చెప్పుచున్నది, "మాటతోను, నాలుకతోను కాక క్రియతోను, సత్యముతోను ప్రేమింతము." వైన్సు నిఘంటువు ఈలాగు చెప్పెను, "ప్రేమ కేవలము అది వాగ్దానము చేసిన క్రియల ద్వారా మాత్రమే తెలియజేయబడును."

తన్నుతాను త్యాగము చేసుకొనును. "ఆయన మన నిమిత్తము ప్రాణముపెట్టెను, గనుక దీనివలన ప్రేమ యెట్టిదని తెలిసికొనుచున్నాము. మనము కూడ సహోదరుల నిమిత్తము మన ప్రాణములను పెట్టబద్ధులమైయున్నాము" (1యోహాను 3:16).

దేవుని ఆజ్ఞలకు విధేయతచూపును. అగాపే ప్రేమయొక్క ప్రాముఖ్యమైన అంశములలో ఒకటి దేవుని ఆజ్ఞలకు లోబడుటము. యేసు ఈలాగు చెప్పెను, "ఒకడు నన్ను ప్రేమించినయెడల వాడు నా మాట గైకొనును" (యోహాను 14:23, 15 కూడా చూడుము). 1యోహాను 5:2 ఈలాగు చెప్పుచున్నది, "మనము దేవుని ప్రేమించుచు ఆయన ఆజ్ఞలను నెరవేర్చువారమైతిమా దేవుని పిల్లలను ప్రేమించుచున్నామని దానివలననే యెరుగుదుము". 1యోహాను 2:5 నందు మనము ఈలాగు చదువగలము, "ఆయన వాక్యము ఎవడు గైకొనునో వానిలో దేవుని ప్రేమ నిజముగా పరిపూర్ణమాయెను."

కృతజ్ఞత కలిగియుండుట. "నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము, ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము" (కీర్తన 103:2). "ప్రతి విషయమునందును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి" (1థెస్స. 5:16). దేవునిపట్ల మన ప్రేమను వెల్లడిపరచునది మన కృతజ్ఞత మాత్రమేకాదు, గాని మనము కృతజ్ఞత కలిగియుండవలెనని నిర్ణయించు కొన్నప్పుడు మరియు ఆయన మనకు అనుగ్రహించిన ఆశీర్వాదములను గుర్తించినప్పుడు, ఆయన మనలను ఎంతగా ప్రేమించుచున్నాడో మరింత సంపూర్ణముగా మనము గ్రహించగలము మరియు ఆయనపట్ల మన ప్రేమ వృద్ధిచెందును. అదేవిధముగా కృతజ్ఞత ఇతరులపట్ల మన ప్రేమను అభివృద్ధిపరచును.

కనికరము. ఒక సమయమునందు, యేసు ఏకాంత ప్రదేశమునకు వెళ్ళిపోయెను, అయితే తన సమూహములు ఆయనను వెంబడించినప్పుడు, "వారిమీద కనికరపడి, వారిలో రోగులైన వారిని స్వస్థపరచెను" (మత్తయి 14:14). అప్పుడు వారికి ఆహారము పెట్టెను. యోహాను ఈలాగు చెప్పుచున్నాడు, "ఈలోకపు జీవనోపాధి గలవాడైయుండి, తన సహోదరునికి లేమి కలుగుటచూచియు, అతనియెడల ఎంతమాత్రమును కనికరము చూపనివానియందు దేవుని ప్రేమ యేలాగు నిలచును?" (1యోహాను 3:17; యాకోబు 2:15-16 కూడా చూడుము).

**బి) సంతోషము** Joy

సంతోషము, ఛారా (chara) అను గ్రీకు పదము నుండి వచ్చెను, ఇది కూడా ఒక ఆజ్ఞయైయున్నది. "ఎల్లప్పుడు సంతోషించుడి" (1థెస్స. 5:15). "ఎల్లప్పుడును ప్రభువునందు ఆనందించుడి, మరల చెప్పుదును ఆనందించుడి" (ఫిలిప్పీ. 4:4). పరిస్థితులతో సంబంధము లేకుండ మరియు మనకు ఇష్టముతో సంబందము లేకుండ మనము ఆనందించుటకు నిర్ణయించుకోవలెను. మన ఆనందము పరిస్థితులను బట్టి ఆధారపడివుండరాదు. అది తండ్రితో మనకు గల సంబంధము మీద ఆధారపడియుండును. ఎటువంటి పరిస్థితులలోనైనను మనము ఆనందించగలము, ఎందుచేతననగా పరలోకమునందున్న మన తండ్రికి మనము దత్త పుత్రులము మరియు కుమార్తెలము మరియు ఆయన మనలను ప్రేమించుచున్నాడు మరియు మన సహవాసమును కోరుచున్నాడు అని మనము యెరుగుదము. అది ఎందుచేతననగా, "జీవముతోకూడిన నిరీక్షణ మనకు కలుగునట్లు.... మనలను మరల జన్మింపజేసెను" (1పేతురు 1:3-4). అందునుబట్టి మనము ఆనందించవలెను (1పేతురు 1:8-9).

మన ఉభయులను ఏకముచేసెను" (ఎఫెస్సీ. 2:14). "మనమందరము విశ్వాస విషయములోను దేవుని కుమారుని గూర్చి జ్ఞాన విషయములోను ఏకత్వముపొంది, సంపూర్ణ పురుషులమగువరకు, అనగా క్రీస్తుకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగువరకు, ఆయన ఈలాగు నియమించెను. పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్యధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపోస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలుగాను, కొందరిని సువార్తికులుగాను, కొందరిని కాపరులుగాను, ఉపదేశకులుగాను నియమించెను" (ఎఫెస్సీ. 4:11–13). "మీరు ఏకమనస్సు లగునట్లుగా ఏకప్రేమ కలిగి యేకభావము గలవారుగా ఉండి, ఒక్కదానియందే మనస్సుంచుచు నా సంతోషమును సంపూర్ణము చేయుడి" (ఫిలిప్పీ. 2:2). "మీలో అసూయయు, కలహమును ఉండగా మీరు శరీరసంబంధులై మనుష్యరీతిగా నడచుకొనువారు కారా?" (1కొరింథీ. 3:3). "దేవుడు సమాధానమునకే కర్తగాని అల్లరికి కర్తకాడు" (1కొరింథీ. 14:33).

**3. ఆందోళన (చింత) నుండి విడుదల సమాధానమైయున్నది.** లేఖనములు మనకు తెలియజేయు చున్నవి, మనము అనేక విధములుగా ఆందోళన చెందకూడదు. మరియు లేఖనములు మనకు తెలియజేయుచున్నవి, ఎట్లు ఆందోళనను అధిగమించవలెను. ఈ భూసంబంధమైన వాటిమీద కాకుండ పైనున్న వాటిమీదనే మన మనస్సులను మరియు హృదయములను కేంద్రీకరించుట మూలమైయున్నది (కొలస్సీ. 3:1–2). "కాబట్టి ఏమి తిందుమో యేమి త్రాగుదుమో యేమి ధరించుకొందుమో అని చింతింపకుడి; అన్యజనులు వీటన్నిటి విషయమై విచారింతురు. ఇవన్నియు మీకు కావలెనని మీ పరలోకపుతండ్రికి తెలియును. కాబట్టి మీరు ఆయన రాజ్యమును, నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకనుగ్రహించబడును" (మత్తయి 6:31–33). "ఆయన మిమ్మును గూర్చి చింతించుచున్నాడు గనుక మీచింత యావత్తు ఆయనమీద వేయుడి" (1పేతురు 5:7). "ఎల్లప్పుడును ప్రభువునందు ఆనందించుడి, మరల చెప్పుదును ఆనందించుడి. మీ సహనమును సకలజనులకు తెలియబడనియ్యుడి. ప్రభువు సమీపముగా ఉన్నాడు. దేనిని గూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకును మీ తలంపులకును కావలియుండును" (ఫిలిప్పీ. 4:4–7).

పౌలు ఫిలిప్పీయులకు ఇచ్చిన సలహా, సమాధానమును కనుగొనుటకు మనకు ఒక ప్రణాళికను అందించును :

ఆనందముగానుండుడి. "ఎల్లప్పుడు ప్రభువునందు ఆనందించుడి". మన ఆనందము ప్రభువైయున్నాడు.

సహనము కలిగి యుండుడి. "మీ సహనము సకల జనులకు తెలియబడనియ్యుడి". గుర్తించుకొనుము, ప్రభువు సమీపముగానున్నాడు, "ఆపత్కాలములో ఆయన నమ్ముకొనదగిన సహాయకుడు" (కీర్తన 46:1). దేనిని గూర్చియు చింతింపవద్దు.

ప్రార్థించు. మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. ప్రతి విషయమందును నిరంతరము ప్రార్థించవలెనని 1థెస్సలోనియ 5:17 తెలియజేయుచున్నది.

కృతజ్ఞత. "కృతజ్ఞతాపూర్వకముగా వుండుడి" 1థెస్స. 5:18 ఈలాగు చెప్పుచున్నది, "ప్రతి విషయమునందును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి". సమాధానముతో కలిపి, మన ఆశీర్వాదములన్నిటికి కారణమును మనము గుర్తించుటను కృతజ్ఞత తెలియజేయును.

దేవుని సమాధానములో విశ్రాంతి. "సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకును మీ తలంపులకును కావలియుండును". అదేవిధముగా మరొక్కసారి, ఈవిధమైన సమాధానము పరిస్థితులనుబట్టి ఆధారపడి వుండదు. ఇది పరిస్థితులకు మించియుండును. "అన్ని పరిస్థితులలోను" దీనిని మనము సాధించగలము. ఇది "సమస్తజ్ఞానమునకు మించినది". "దృశ్యములు అశాశ్వతము, అదృశ్యము శాశ్వతము" అని ఇది గుర్తించును (2కొరింథీ. 4:18). ఈ పరిస్థితులు



తాత్కాలికము; దేవుని యొక్క లక్షణములు, ఆయన నమ్మకత్వము, ఆయన వాగ్దానములు శాశ్వతమైయున్నవి. ఈ ప్రకృతి వలయంలో సమాధానము ఎక్కడను లేదు, ఈ ప్రకృతికి వెలుపల దేవుని సమాధానమును మనము కనుగొనగలము. దేవుని యొక్క సమాధానము, పరిస్థితులన్నియు అనుకూలముగనున్నప్పుడు గల నెమ్మది, మంచి సంగతులు కాదు. పరిస్థితులన్నియు విఫలము చెందినప్పుడు, మనము నిబ్బరముగా వుండేటట్లు మరియు జీవించగలిగేటట్లుగా చేయు ఆత్మసంబంధమైన దిక్సూచియైయున్నది. ఖచ్చితముగా, ఫిలిప్పీ పత్రికలో సైనికపరమైన అలంకారమును ఉపయోగించెను, దేవుని సమాధానమును గూర్చి చెప్పుచు, అది మీ హృదయములకును మీ తలంపులకు "కావలి"గా యుండును అని చెప్పెను. ఇక్కడ దృశ్యము ఆయుధములు ధరించిన సైనికుడు లేదా సైనికుల గుంపు, ఒక ప్రాంతమును కాపలాకాయుచు సంరక్షించుచు తిరుగుచున్నవారు మరియు చొరబాటుదారులందరిని తిప్పికొట్టుదురు.

పరిస్థితులు అసాధ్యముగాను మరియు అధికముగాను వున్నప్పుడు, పరిస్థితులకంటే గొప్పవాడైన దేవునివైపు మన కన్నులు కేంద్రీకరించవలెను. ఎలీషా యొక్క సేవకుడు తమ పట్టణము శత్రుసైన్యములచే చుట్టబడినప్పుడు పరిస్థితులు చాలా దారుణముగా నుండెను. అయితే ఎలీషా ఈలాగు చెప్పెను, "భయపడవద్దు, మన పక్షమున వున్నవారు వారికంటె అధికులైయున్నారు" అప్పుడు ఆయన అతని సేవకుని యొక్క కన్నులు తెరచెను, "ఎలీషా చుట్టును అగ్ని పర్వతము అగ్ని గుఱ్ఱములచేత రథములచేతను నిండియుండుట చూచెను" (2రాజులు 6:16–17). ఇశ్రాయేలీయులకు గొల్యాతు భారీ శరీరము గలవాడు, అయితే దావీదు యుద్ధము చేయువాడు దేవుడు అని చూచెను మరియు "యుద్ధము యెహోవాదే" (1సమూయేలు 17:47). రాజగు యెహోషాపాతు ఈలాగు చెప్పెను, "మామీదికి వచ్చు ఈ గొప్ప సైన్యముతో యుద్ధము చేయుటకును మాకు శక్తిచాలదు; ఏమి చేయుటకును మాకు తోచదు", అయితే దేవుని ప్రవక్త ఈలాగు చెప్పెను, "ఈ గొప్ప సైన్యమునకు మీరు భయపడకుడి, జడియకుడి, యీ యుద్ధము మీరు కాదు దేవుడే జరిగించును" (2దిన. వృ. 20:12,15). మన సమస్యలు ఎంత పెద్దగా కనిపించినప్పటికిని, దేవుడు ఎప్పుడు అంతకంటె పెద్దవాడైయున్నాడు. దేవునికి అసాధ్యమైనది యేదియులేదు (లూకా 1:37). పరిష్కారము చేయుటకు కష్టతరమైన పరిస్థితులు ఏమియు దేవునికి వుండవు. మనయొక్క భౌతిక సంబంధమైన పరిస్థితులకంటె దేవునియొక్క గొప్పతనము మరియు నమ్మకత్వము మీద మనము దృష్టి కేంద్రీకరించినప్పుడు, "జ్ఞానమునకు మించిన" సమాధానమును మనము కనుగొనగలము. సమాధానమునకు సంబంధించిన ఈ అంశము మొట్టమొదటిదైయున్నది; దేవుని యొక్క అధికారము అంగీకరించినప్పుడు, మనము భయపడనవసరం లేదు, చింతించనవసరం లేదు.

కీర్తన 46:1–3 ఈలాగు ప్రకటించెను, "దేవుడు మనకు ఆశ్రయమును, దుర్గమునైయున్నాడు, ఆపత్కాలములో ఆయన నమ్ముకొనదగిన సహాయకుడు, కావున భూమి మార్పునొందినను నడిసముద్రములలో పర్వతములు మునిగినను, వాటి జలములు ఘోషించుచు నురుగుకట్టినను, ఆ పొంగునకు పర్వతములు కదలినను మనము భయపడము." మనము శ్రమలలోవున్నప్పుడు, మన ప్రపంచము కంపించినను, మనము అనిశ్చితిని యెదుర్కొన్నప్పుడు, "నిశ్చలమైన రాజ్యము"పై దృష్టి కేంద్రీకరించవలెను (హెబ్రీ 12:28). ఇది దేవుని యొక్క సమాధానమైయున్నది.

### డి) దీర్ఘశాంతము Patience

దీర్ఘశాంతము అనగా ఓర్పు, సహనం, ఓరిమి, ఓపిక, తాళిమి మొదలగు భావమిచ్చును. మాక్రోతుమియ (makrothumia) అనుపదము ఇక్కడ వాడబడెను, వ్యక్తులకు సంబంధించి ఈ పదము ప్రత్యేకించి రోగులకు ఉపయోగించబడెను. ఈ పదమునకు ఉపయోగించబడిన మరొక పదము "ఓర్పు", మరొకపదము "సహనము", హుపోమోనె (hupomone), విషయములకు సంబంధించి ప్రత్యేకముగా సహనము. దీర్ఘశాంతము ఈ రెండు పరిస్థితులలోను, దేవుని సమయము యొక్క భావములో, మన భావములోకాదు, విషయములను వెదకుటైయున్నది. మనము తక్షణమే పరిష్కారములను ఆశింతుము; మనము "క్షణములో ఆహారం" (fast food) సమాజములో నివశించుచున్నాము. "వెనువెంటనే" దేవుడు మన ప్రార్థనలకు జవాబు కావలెను మరియు మన వాగ్దానములు నెరవేరవలెను; "వెనువెంటనే" ఇతరులయొక్క వ్యక్తిత్వము మరియు ప్రవర్తన మారిపోవలెనని మనము కోరుకొందుము. దేవుని యొక్క కాలపట్టిక తరచుగా నెమ్మదిగా వుండును, అయితే ఆయన యొక్క నిర్ణయములు ఎల్లప్పుడు సరియైనవి.

దయాళుత్వము మన స్థితిపై ఆధారపడియుండును, ఫిలిప్పీ 2:3-4నందు వివరించబడెను : "కక్షచేతనైనను వృథాతిశయము చేతనైనను ఏమియుచేయక, వినయమైన మనస్సుగలవారై యొకనినొకడు తనకంటె యోగ్యుడని యెంచుచు, మీలో ప్రతివాడును తన సొంత కార్యములను మాత్రమేగాక యితరుల కార్యములను కూడా చూడవలెను."

దయాళుత్వము వినయముగా మనలను మనము సమర్పించుకొనుట, ప్రేమను కృపను తిరిగి ఇవ్వగలగలేనివారికి, కొన్ని సంవత్సరములలో దానికి తగనివారికి, మరియు తరచుగా కృతజ్ఞత మనకు చెప్పలేనివారికి చూపునదైయున్నది. ప్రాథమికముగ, దయాళుత్వము అనగా ఒక ఆలోచనయైయున్నది, అది ఇతరులపట్ల ఆలోచనలకు తగ్గట్టుగా నడిపించును.

సామెతలు 19:22 మొదటి భాగము ఈలాగు చెప్పుచున్నది, "కృపచూపుట నరుని పరులకు ప్రియులుగా చేయును". కీర్తనలు 25:6 దయాళుత్వము యొక్క పుట్టుకను గూర్చిన ఆసక్తికరమైన విషయమును తెలియజేయును : "యెహోవా, నీ కరుణాతిశయములను జ్ఞాపకము చేసికొనుము, నీ కృపాతిశయములను జ్ఞాపకము చేసికొనుము, అవి పూర్వము నుండి యున్నవేగదా." దేవుడు ఈ సర్వసృష్టి, అదేవిధముగా మానవాళిని సృష్టించెను, మరియు మనము ఇక్కడ జీవించునట్లు కృపచేత మనలను అనుమతించుచున్నాడు. ఆయన మార్గము మాత్రమే నిజమైన సంతోషములను తీసుకొని వచ్చు మార్గమైయున్నదని యెరిగి, ఆయన యొక్క ఈ మార్గమును మనము ఎంచుకోవలెనని ఆయన గట్టిగా కోరుకొనుచున్నప్పటికిని, మన సంతోషము కొరకై మనము జీవించుటకు ఆయన కూడా మనకు అవకాశము ఇచ్చుచున్నాడు, ఇది గొప్ప దయయైయున్నది.

ఎందుకు దేవుడు మనపట్ల దయను వ్యక్తపరచుచున్నాడు? ఎందుచేతననగా మనము ఆయనవలె నుండవలెనని దేవుడు కోరుకొనుచున్నాడు. దేవునియొక్క కరుణాతిశయములు మరియు దయాళుత్వము అనుగ్రహించబడుచున్నప్పటికిని, ఆయన యొక్క దయనుబట్టి ఆయన యొక్క ప్రేమను ఆయన సేవకులు గుర్తింతురు. ఆయన యొక్క మాదిరిని మనము అనుసరించినట్లయిన మనకు కూడ అది వాస్తవమైయున్నది, ఆయన కృపామయుడు మరియు దయాళుడైయున్న ప్రకారము మనమును వుందుము. దేవుడు ప్రేరేపణగల ప్రజలందరి ద్వారా కనుపరచబడిన దేవునియొక్క కృప మరియు దయ అనేకమారులు బైబిలు చరిత్ర తెలియజేయును. దేవుడు తన ప్రజలను నడిపించుటకు మరియు విడుదలచేయుటకు ప్రవక్తలను పంపెను మరియు నాయకులను నిలబెట్టెను.

ఎఫెస్సీ. 4:32 ఈలాగు చెప్పుచున్నది, "ఒకనియెడల ఒకడు దయకలిగి కరుణా హృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకనినొకరు క్షమించుడి". 31వ వచనము దీనికి వ్యతిరేకమైనవి చెప్పెను : "సమస్త ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ, సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి." ఈ లక్షణములను దేవుడు తాను ఎంపికచేసుకున్న ప్రజలలో ఉండకూడదని కోరుచున్నాడు. అయితే, మనము వెలుగును ప్రతిబింబించవలెను మరియు ఆయన యొక్క కనికరము, కృప మరియు దయ మాదిరిగా వుండవలెను.

**ఎఫ్) మంచితనము** Goodness

అగస్తోసున్ (agathosune) మంచితనమునకు గ్రీకు పదమైయున్నది, హృదయముయొక్క నైతికతను మరియు సద్గుణమును తెలియజేయుచున్నది. ఇది నిరంతరము ఫలించు ఫలమైయున్నది. ఇది ఎల్లప్పుడు మృదువైనది లేదా నెమ్మదియైనది కాదు; ఇది దండించుట, తప్పుదిద్దుట లేదా శిక్షించుటలో కూడా కనిపించును, క్రీస్తు రూకలు మార్చువారిని దేవాలయమునుండి త్రోలివేసినట్లుగా నుండును. "విశ్వాసయుక్తమైన ప్రతికార్యమును బలముతో సంపూర్ణము చేయుచు, మన దేవుడు తన పిలుపునకు మిమ్మును యోగ్యులుగా ఎంచునట్లు మీకొరకు ఎల్లప్పుడును ప్రార్థించుచున్నాము" (2థెస్స. 1:11).

కీర్తన 33:4-5నందు ఈలాగు మనము చదువగలము, "యెహోవా వాక్యము యదార్థమైనది, ఆయన చేయునదంతయు నమ్మకమైనది. ఆయన నీతిని న్యాయమును ప్రేమించుచున్నాడు, లోకము యెహోవా కృపతో నిండియున్నది." ఈ భూమి ఆయన యొక్క మంచితనముతో నిండిపోవలెనని కోరుకొనుచున్నాడు. ఏది మంచిదైనట్లు ఆయన గుర్తించునో అది బైబిలులో తెలియజేయబడును. కొన్ని దైవికమైన లక్షణములు



బైబిలులో కొన్నింటిని కలసియున్నవి, సత్యము, నీతి, న్యాయము మరియు వెలుగు. ఎఫెస్సీ. 5:8-10 కొన్ని పర్యాయపదములను ఉపయోగించెను : "పూర్వమందు చీకటియైయుంటిరి, ఇప్పుడైతే ప్రభువునందు వెలుగైయున్నారు. వెలుగు ఫలము సమస్తవిధములైన మంచితనము, నీతి, సత్యమను వాటిలో కనబడుచున్నది. గనుక ప్రభువుకేది ప్రీతికరమైనదో దానిని పరీక్షించుచు, వెలుగు సంబంధులవలె నడచుకొనుడి."

కీర్తన 52:1 ఈలాగు చెప్పుచున్నది. "దేవుని కృప (మంచితనము) నిత్యముండును." యేమిటి ఆ మంచితనము? ఇది చెడుపై మంచి చేయుటకు మరియు తప్పుపై సరియైనది చేయుటకు సంపూర్ణమైన నిర్ణయముతో కూడినది. గలతీ. 5:2లో ఆత్మఫలముయందు మంచితనము ప్రస్తావించబడెను, ఇతరులకు మంచిని ధారాళముగా చేయుట కూడా వున్నది. ఎందుకు మనము మంచితనమును చూపించవలెనని దేవుడు కోరుచున్నాడు? ఎందుచేతననగా, దేవుడు మంచివాడు గనుక, మరియు మనము ఆయనవలె వుండటకు, మనము మంచితనము ఫలమునందు వృద్ధిచెందవలెనని ఆయన మనలను కోరుచున్నాడు. కీర్తన 107 చదువుము : "ఆయన కృపనుబట్టియు నరులకు ఆయన చేయు ఆశ్చర్యకార్యములను బట్టియు, వారు యెహోవాకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుదురు గాక". కీర్తనకారుడు ఇంకను ఈలాగు చెప్పుచున్నాడు. దేవుడు తన ప్రజలను తమ పాపముల వలన కలిగిన కష్టకాలమందు మరియు ఆపదలనుండి విడుదల చేసెను మరియు ఆయన వారిని చక్కని మార్గమున నడిపించెను (6-8). మనయొక్క మంచితనము మానవులు ఇతరులు చూచి కృతజ్ఞత కలిగి వుండేదిగా వుండవలెను, దేవుడు మనపట్ల ఆశ్చర్యకరమైన మేలులుబట్టి దేవునిపట్ల మనము కృతజ్ఞత కలిగియున్నట్లు.

ప్రత్యామ్నాయమేమిటి? మనలను ఇష్టపడని సాతానుచే మోసగించబడిన లోకసంబంధమైన విలువలనుబట్టి తప్పు ఒప్పులను మనము నిర్ణయించవలసి వచ్చినప్పుడు యేమి జరుగును. సాతాను గూర్చి యోహాను 8:44 ఈలాగు మనకు చెప్పుచున్నది, "ఆది నుండి వాడు నరహంతకుడైయుండి, సత్యమందు నిలచినవాడు కాడు; వానియందు సత్యమేలేదు; వాడు అబద్ధమాడునప్పుడు తన స్వభావమును అనుసరించియే మాటలాడును; వాడు అబద్ధికుడును అబద్ధమునకు జనకుడునైయున్నాడు."

దేవుని యొక్క మంచితనమును ఆయన యొక్క ఆజ్ఞలు మరియు గుణలక్షణములను ఆధారము చేసికొని మనము వెల్లడిచేయవలెనని ఆయన కోరుచున్నాడు. ద్వితీయోప. 6:24 ఈలాగు బయలుపరచెను, "మనకు నిత్యము మేలు కలుగుటకై యెహోవా నేటివలె మనలను బ్రతికించునట్లు మన దేవుడైన యెహోవాకు భయపడి యీ కట్టడలనన్నిటిని గైకొనవలెనని మనకు ఆజ్ఞాపించెను."

దేవుడు "శ్రేష్టమైనవి" సృష్టించెను గనుక మనకు యేది శ్రేష్టమైనదో దేవుడు యెరుగును. శ్రేష్టమైనది నిర్వచించబడిన రాబోవు రాజ్యములో నుండి నరికివేయబడక తప్పించుకొనినట్లయితే ఆయన మనపట్ల కనుపరచిన శ్రేష్టతలోనుండి మనము కొనసాగవలెను (రోమా 11:22). ఎందుకు మనము మంచితనమును చూపవలెనని దేవుడు కోరుచున్నాడు? ఎందుచేతననగా అది మనకు మంచిది మరియు మనచుట్టు వున్నవారికి మంచిది. మనము నిజముగా మంచితనమును వెలుగువలె ప్రకాశింపజేయవలెను – ప్రయోజనకరమైన ఆజ్ఞ మరియు దేవునియొక్క నీతి. తుదకు, దేవుడు మంచివాడైయున్నాడు గనుక మనము మంచిని కనుపరచవలెనని దేవుడు కోరుచున్నాడు, మరియు మనము ఆయనవలె నుండవలెనని కోరుచున్నాడు – మరియు నిత్యము ఆయన బిడ్డలుగా వుండవలెను (రోమా 8:16-17).

**జి) విశ్వాస్యత (విశ్వాసము)** Faithfulness (Faith)

గ్రీకు పదమైన పిస్టిస్ (pistis) అనగా అర్థము "విశ్వాసము". అత్యంత ఆధునికమైన అనువాదములలో "విశ్వాస్యత" అని అనువాదము చేయబడెను. వైన్సు నిఘంటువు ఒకే భావములో రెండు అంశములను గూర్చి తెలియజేసెను. కర్త వాచకము (active sense) నందు పిస్టిస్ (pistis) అనగా అర్థము, "నమ్మకము, విశ్వసించుట, ఆధారపడుట" – సాధారణముగా మనము విశ్వాసము అని పిలుస్తాము, కర్మవాచకము (passive sense) నందు దీనియొక్క అర్థము, "నమ్మకమైన, విశ్వసింపదగిన, ఆధారపడదగిన" – సాధారణముగా మనము విశ్వాస్యత అని పిలుస్తాము. ఆత్మఫలము యొక్క ఒక అంశము అని మనము భావించినప్పుడు, ఈ రెండు భాగములను పరిగణనలోనికి తీసుకొనబడును.

పౌలు, మంచితనమును సాత్వికము మరియు మృదుత్వముతో చేర్చెను, ఈ పదములు, మంచితనమునకు అణుకువ అవసరమైయున్నది చూపుటకు సహాయము చేసెను, ఎందుచేతననగా గర్వము మరియు హెచ్చించుకొను మనస్థత్వము సాధారణముగా గర్వము మరియు అహంకారము యొక్క ఫలితమైయున్నది.

మంచితనము అనగానేమి ? ఇతరుల మీద హెచ్చించుకొనుటకు బదులుగా, వారిపట్ల సాత్వికమును మరియు వినయమును చూపించవలెనను స్వభావమైయున్నది. ఇటువంటి వైఖరి ప్రజలపట్ల నిజమైన ప్రేమగల ఆత్మనుండి ప్రవహించును – ప్రజలు క్షేమముగా వుండవలెనని నిజముగా కోరుకొను ఫలితము. ఇటువంటి వైఖరి ఇతరులను గూర్చి ఏలాగు మనము ఆలోచించుచున్నాము మరియు వ్యవహరించుచున్నాము మరియు వారిని గూర్చి మనము ఏమి చెప్పుచున్నాము అనునది తెలియజేయును.

మనము ఎందుకు మంచితనమును వెల్లడి చేయవలెనని దేవుడు కోరుచున్నాడు ?

ఫిలిప్పీ. 4:5 ఈలాగు మనకు చెప్పెను, “మీ సహనము (మృదుత్వము)ను సకల జనులకు తెలియబడనియ్యుడి”. దేవుడు ఎవరిలోనైతే వుండి పనిచేయుచున్నాడో వారు ఎట్లు మృదువుగా ఆలోచింతురో, క్రియలు చేయుదురో లేదా మాట్లాడుదురో ఆయన ఎందుకు పట్టించుకొను చున్నాడు? ఈ విశ్వంలో దేవుడు సర్వశక్తిని కలిగియున్నాడు, ఆయినప్పటికీ ఆయన మనతో మృదుత్వము కలిగియున్నాడు, మరియు మనము ఆయనవలె వుండుటకు నేర్చుకొనవలెనని కోరుచున్నాడు. అప్పుడు, మనకు ఆయనకు శక్తిని ఇచ్చినప్పుడు, మనము క్రూరముగా మరియు నిర్లక్ష్యముగా ఉపయోగించమని ఆయన యెరుగును.

మనము చూచినట్లుగా, వినయము దగ్గరగా మంచితనముతో సంబంధము కలిగియున్నది, అందుచేత మనము కూడా గమనించవలయును, ఎట్లు దేవుడు వినయమును చూచుచున్నాడు. యాకోబు 4:6 మరియు 1పేతురు 5:5 రెండును ఈలాగు చెప్పుచున్నవి, “దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును” (సామెతలు 3:34). దేవుడు గర్విష్టులను ఎదిరించును, మనలను బాధపెట్టిన వారిపట్ల మృదువుగా లేకుండ గర్వపూరితమైన నిర్ణయములను కూడా, ఎవరైతే మనపట్ల కఠినముగా వున్నారో లేదా మృదుత్వమును ఎవరైతే పొందనర్హులని మనము భావించమో అటువంటి నిర్ణయములను కూడా ఎదిరించును.

వ్యభిచారములో పట్టబడిన స్త్రీపట్ల క్రీస్తు మంచితనమును కనుపరచినటువంటి దానిని మనము కనుపరచవలెనని దేవుడు కోరుచున్నాడు (యోహాను 8:1–11). గర్వముతో మరియు స్వనీతితో నిండిపోయి పాపిపై మొట్టమొదటి రాయి వేయుటకు బదులుగా, యేసుక్రీస్తు యొక్క మాదిరిని మనము అనుసరించవలసియున్నది, నీవు వెళ్లుము ఇక ఎన్నడు పాపము చేయకుమని మృదువుగా చెప్పవలయును. ఇటువంటి మృదుత్వము గల మాదిరిని మనము అనుసరించవలెనని దేవుడు కోరుచున్నాడు.

ఈ ఆజ్ఞ ఇచ్చుటకు అనేక కారణములు కలవు. మనము పాపము చేసి, దిద్దుబాటు అవసరమై యున్నప్పుడు దేవుడు మనపట్ల అపారమైన మంచితనమును కనుపరచెను, మరియు మనము ఇతరులపట్ల అటువంటి దానినే కనుపరచవలెనని ఆయన కోరుచున్నాడు. అదేవిధముగా, భావోద్రేకములకు గురియగు పరిస్థితులు మరియు అల్లర్లతోకూడిన గొడవలు సరియైన మార్గముకాదు అని ప్రపంచమునకు మంచితనము తెలియజేయుచున్నది. మానవాళి తమ జీవితములను నిజముగా మార్చుకొనుటకు మరియు దేవుని యొద్దకు వచ్చుటకు మృదువైన స్పర్శ అవసరమైయున్నది గనుక మనము మృదుత్వమును (మంచితనము) కనుపరచవలెనని దేవుడు కోరుచున్నాడు.

### ఐ) **ఆశానిగ్రహము** Self-control

గ్రీకుపదమైన ఎగ్క్రటేయ (egkrateia) “బలము, అధికారము” అను అర్థమిచ్చు మూలము నుండి వచ్చెను. ఇది ఆశానిగ్రహము అనగా శరీరాశలనుండి పుట్టుకొని వచ్చువాటిపై, అధికారమును చూపుట లేదా వ్యతిరేకముగా శక్తిని చూపుటను తెలియజేయుచున్నది. మనము మన శరీరమును నియంత్రించు కొనుటలో విఫలము చెందినప్పుడు, మనము “అపవాదికి చోటిచ్చుచున్నాము” (ఎఫెస్సీ. 4:27). మనలో ఆశానిగ్రహము లేకపోవుటవలన సాతాను మనలను శోధించునట్లు మనము అనుమతించుటైయున్నది. మనము ఆత్మచేత జీవించి, శరీర కోరికలను చంపివేసినప్పుడు, యేసు చెప్పినట్లుగా, మనము ఈలాగు



చెప్పుటను ప్రారంభించగలము, “ఈ లోకాధికారి (సాతాను)...... నాతో వానికి సంబంధము లేదు” (యోహాను 14:30). 1పేతురు 5:8–9 చెప్పుచున్నది గమనింపుము “నిబ్బరమైన బుద్ధిగలవారై (ఆశానిగ్రహము) మెలకువగా ఉండుడి; మీ విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు. లోకమందున్న మీ సహోదరులయందు ఈ విధమైన శ్రమలే నెరవేర్చబడుచున్నవని యెరిగి, విశ్వాసమందు స్థిరులై వానిని ఎదిరించుడి. “ఆత్మసంబంధమైన పోరాటములో మనము విజయము సాధించవలెననినట్లయిన ఆశానిగ్రహము అత్యావశ్యకమైయున్నది.

మనమీద శరీరమునకు అధికారము కలిగియున్నప్పుడు, రోమా 7:14–25నందు పౌలు వివరించిన స్థితిలో మనమువున్నట్లు కనుగొనగలము, “నేను చేయునది నేనెరుగను; నేను చేయ నిశ్చయించునది చేయక ద్వేషించునదియే చేయుచున్నాను”. “నాయందు, అనగా నా శరీరమందు మంచిది ఏదియు నివసింపదని నేనెరుగుదును. మేలైనది చేయవలెనను కోరిక నాకు కలుగుచున్నది గాని, దానిని చేయుట నాకు కలుగుచున్నది గాని, దానిని చేయుట నాకు కలుగుటలేదు. నేను చేయగోరు మేలు చేయక చేయగోరని కీడు చేయుచున్నాను”. ఇక్కడ పౌలు వివరించినది ఆశానిగ్రహమునకు వ్యతిరేకమైయున్నది. పరిశుద్ధాత్మ శక్తిచే మనము బలవంతులము అవుదుము గనుక, మనము ఆత్మచే జీవించగలము మరియు శరీరక్రియలను చంపుదుము, అప్పుడు మనము ఆశానిగ్రహము గలవారమగుదుము.

రోమా 6:13–14 నిజమైన ఆశానిగ్రహమును గూర్చి వివరించెను. “మరియు మీ అవయవములను దుర్నీతి సాధనములుగా పాపమునకు అప్పగింపకుడి, అయితే మృతులలోనుండి సజీవులమనుకొని, మిమ్మును మీరే దేవునికి అప్పగించుకొనుడి, మీ అవయవములను నీతి సాధనములుగా దేవునికి అప్పగించుడి. మీరు కృపనే గాని ధర్మశాస్త్రమునకు లోనైనవారు కారు, గనుక పాపము మీమీద ప్రభుత్వము చేయదు.”

ఒక విధముగా చూస్తే, ఆశానిగ్రహము ఆత్మఫలమునందలి ఇతర అంశము యొక్క సారాంశమైయున్నది. ఆత్మఫలము నీలో వృద్ధిచెందుటకు నీ యొక్క హృదయము మరియు శరీరమును నీఆత్మ యొక్క (అక్కడ పరిశుద్ధాత్మ నివసించును) నియంత్రణలో వుండునట్లు అనుమతించవలెను. ఎంతవరకు అనుమతిస్తావో అంతవరకు మనము పరిపూర్ణతను మరియు సంపూర్ణతను సాధిస్తాము, మనము యేక మనస్సుగలవారమగుదుము, మనము అంతరంగమందు శాంతిని సాధిస్తాము, మరియు మనము సంపూర్ణముగా దేవునికి లోబడతాము.

సమస్త పాపకార్యములన్నియు చేయుటకు గల లక్షణము ఆశానిగ్రహము లేకపోవుటైయున్నది. మనము ఆశానిగ్రహమును వృద్ధిచేసుకొని మరియు నిజమైన తృప్తిని పొందుట నేర్చుకొని మరియు ఆత్మచేత నడిపించబడు జీవితమును ఆనందించినప్పుడు, ఈ పాపకరమైన ప్రేరేపణలు తగ్గుముఖము పట్టును.

మనము ఆత్మచే జీవించినప్పుడు, మన జీవితములు “ఆత్మఫలము”ను ఫలించును. గమనింపుము పౌలు “ఆత్మఫలము”లో ప్రేమను మొట్టమొదటిగా ప్రస్తావించెను, ఎందుచేతననగా ఇతర ఆత్మఫలములన్నియు ప్రేమచేత ప్రభావితము చేయబడును. ఈవిధముగా చూస్తే, దేవుని బిడ్డలకు నిరంతరము వచ్చు మంచి ఆలోచనలకు మరియు క్రియలకు వెనుకవున్న ప్రేరేపణ ప్రేమయైయున్నది.

**ప్రేమ :** సమస్త ఆత్మఫలము యొక్క మూలము

- సంతోషము ప్రేమయొక్క ఆనందమైయున్నది.
- సమాధానము ప్రేమయొక్క నమ్మకత్వమైయున్నది.
- దీర్ఘశాంతము ప్రేమయొక్క సహనమైయున్నది.
- దయాళుత్వము ప్రేమయొక్క సేవయైయున్నది.
- మంచితనము ప్రేమయొక్క సహాయమైయున్నది.
- విశ్వాస్యత ప్రేమయొక్క స్పర్శయైయున్నది.
- ఆశానిగ్రహము ప్రేమయొక్క నియంత్రణయైయున్నది.

**సంతోషము** Joy

**లేఖనభాగము : లూకా 24:33-53**

1. ఈ లేఖనభాగమును అర్థము చేసుకొని ఎటువంటి అభివృద్ధిని శిష్యత్వములో చూడగలము ?
2. ఇద్దరు పదనొకండు మందిని మరియు ఇతరులను చూచిన మొట్టమొదటి క్షణములను చిత్రీకరించుకొనుము (33-35 వ॥లు). నీవు చూచినది మరియు విన్నది వివరించుము.
3. ఇక్కడ సంఘటనను అకస్మాత్తుగా ఒకటి ఆటంకపరచెను (36-39 వ॥లు). ఆ గదిలోని వాతావరణము ఎట్లు మార్పుచెందెను ?
4. యేసుక్రీస్తు యొక్క చేతులు మరియు పాదములు యేసును చూచుటకు ఎట్లు శిష్యులకు సహాయము చేసెను ? (39-40 వ॥లు).
5. యేసుక్రీస్తు తినుటచూడగా శిష్యుల యొక్క విశ్వాసము ఎన్నివిధములుగా వృద్ధిచెందెను (41-43 వ॥లు).
6. మీకు అత్యంత అసాధ్యమైన కల నిజమగుటను గూర్చి ఆలోచింపుము. ఇది ఎట్లు శిష్యులు అత్యానంద భరితులయితిరో అనుటకు మరియు విశ్వసించుటకు ఆశ్చర్యభరితులయితిరో నీవు అర్థము చేసుకొనుటకు ఎట్లు సహాయము చేయును ? (41వ॥).
7. యేసు నిజమని నీవు నమ్ముటకు ఎప్పుడు నీకు కష్టము ?
8. ఎందుకు ఈ క్రియలు – ఆయన వారికి చేతులను, పాదములను చూపించుట మరియు వారియెదుట తినుట – లేఖనములను అర్థము చేసుకొనుటకు వారియొక్క హృదయములను ఆయన తెరచుటకు ముందు అవసరమైయుండెను ? (45 వ॥)
9. మెస్సీయ రోమా పరిపాలనను తీసివేసి, ఇశ్రాయేలీయుల యొక్క గతకాలపు ఘనతను పునరుద్ధరించు ఒక రాజకీయ యోధుడుగా శిష్యులు, ఇతర యూదులతో కలిపి ఎదురుచూచిరి. యేసుక్రీస్తు పట్ల వారియొక్క దృష్టి మార్పుచేయు మరియు క్లుప్తముగా ఇక్కడ ఎట్లు అర్థముగావించెను ? (46-47 వ॥లు)
10. తండ్రి ఏమైతే వాగ్దానము చేసెనో అది భవిష్యత్తులో శిష్యుల యొద్దకు పంపబోవు పరిశుద్ధాత్ముడై యున్నాడు. ఇప్పుడు ఇక్కడ యేసు యేమైతే చెప్పెనో దానియొక్క వెలుగులో, ఆత్మ వుండుట ఎందుకు అంత ప్రాముఖ్యమైయున్నది ?
11. 52-53 వ॥లలో శిష్యులు కలవరపడుట మరియు అవిశ్వాసము నుండి "మహానందము"నకు మార్పు చెందిరి. ఎట్లు యేసుయొక్క పునరుత్థానము మరియు వాగ్దానము చేయబడిన పరిశుద్ధాత్మ ఆనందమును నిర్వచించుటకు మీకు సహాయము చేసెను ?
12. మన జీవితములలోని ప్రత్యేక సందర్భములలో మనము పొందు సంతోషము ఎట్లు క్రైస్తవ ఆనందమునకు భిన్నమైయున్నది ?

**దేవుడు యేమైయున్నాడో మరియు ఆయన మనకు యేమి చేసెనో దానినిబట్టి ఆయనను కీర్తించుటకు సమయమును కేటాయింపుము.**



**సమాధానము** Peace

**లేఖనభాగము : యెషయా 43:1-7**

1. ఇశ్రాయేలీయులతో దేవునిగల ఒక ప్రత్యేకమైన సంబంధమును తెలియజేయు మాటలు మరియు పదములు ఏమిటి ?
2. దేవుడు తన ప్రజలకు రెండు మారులు భయపడవద్దు అని చెప్పెను (1, 5 వ॥లు). ఏ ప్రమాదమును వారు ఎదుర్కొనబోవుచున్నారు (2 వ॥) ?
3. నీవు ఎట్లు ఈ భయములను ఎదుర్కొనుటలో వ్యవహరింతువు ?
4. దేవుని యొక్క సమాధానము విరోధినుండి స్వాతంత్ర్యముపై ఆధారపడకపోయినట్లయితే (2 వ॥) అది దేనిమీద ఆధారపడును ?
5. సమాధానమును వృద్ధిచేయుటలో ఎటువంటి పాత్రను విరోధి పోషించును ?
6. ఎట్లు 3-4 వ॥లు దేవుడు తన ప్రజలకు సందర్భమునుబట్టి ఏమిచేయునో ఎట్లు ముందుగా తెలియజేయును ?
7. వచనములు 5-7 చూడుము. ఈ విధముగా దేవుడు ఎట్లు నీ పక్షముగా పనిచేస్తే ఎట్లు వుండును?
8. ఈ లేఖనభాగము నుండి తప్ప దేవునిని గూర్చి మరియొకటి నేర్చుకోకపోయినట్లయితే, ఆయన ఎటువంటివాడని నీవు కనుగొందువు ?
9. దేవునిని యెరుగుటకు మరియు ఆయన అందించు సమాధానమును స్వీకరించగలవారముగ వుండుటకు మధ్యగల ఏ సంబంధమును నీవు చూచితివి ?
10. నీ జీవితములో అతి ప్రాముఖ్యమైన ప్రముఖవక్తిని గూర్చి, నీవు ప్రేమించువానిని గూర్చి నమ్మి మరియు అర్థము చేసుకొను (నిన్ను కూడా అర్థము చేసుకొనిన) వ్యక్తిని గూర్చి ఆలోచించుము. ఇంత సన్నిహితము ఎట్లు ఆ వ్యక్తిని నీవు ఎరిగితివి ? అదేవిధముగా దేవునిని ఎన్ని రీతులుగా నీవు యెరుగగలవు ?
11. ప్రస్తుతము నీవు చింతించుచున్న వాటిని గూర్చి ఆలోచించుము. ఎంత సన్నిహితముగా దేవుడు తన సమాధానపు ఆత్మను నీలో వుంచియున్నాడని యెరుగుట ఎట్లు ?

**ఈ లేఖనభాగములో దేవుని లక్షణములను గూర్చి వెల్లడి చేయుబడునవి నీవు చూచి ఆయనకు కృతజ్ఞతలు తెలియజేయుము. నీవు ఆందోళన చెందు నీ జీవితములోని అంశములలో శాంతి సమాధానములు తీసుకొనివచ్చునట్లు ఆయనను అడుగుము.**

**మంచితనము** Goodness

**లేఖనభాగము : కీర్తనలు 107**

1. మొత్తము కీర్తన అంతటియొక్క ముఖ్యమైన సారాంశము అంతయు 1–3 వ॥లలో ఎట్లు పరిచయము చేయుచున్నది ?
2. దేవునియొక్క మంచితనమును గూర్చి 4–9, 10–16, 17–22 మరియు 23–32 వచనములలో కీర్తనాకరుడు నాలుగు ఉదాహరణలు చెప్పెను, ఎట్లు ఈ ఉదాహరణలన్నియు ఒకేరకమైయున్నవి?
3. ఈ భాగములలోవున్న ప్రతివ్యక్తి ఎటువంటి అవసరతలను కలిగియున్నారు ?
4. ఇటువంటి అవసరతలలో నీకు సంబంధించినవి యేమివున్నవి ? (ఉదాహరణకు, మనము ఒక వ్యసనమునకు బంధీయై యుండవచ్చును).
5. ఇటువంటి ప్రతి సందర్భములో ప్రజలు దేవుని సహాయము కొరకు అభ్యర్థింతురు. నీవు బాధలో వున్నప్పుడు మొట్టమొదటిగా ఇటువంటి పరిస్థితిని నీవు తరచుగా ఎదుర్కొంటున్నావా? అలాకాకపోతే, మరి యేమైయున్నది ?
6. కీర్తనాకారుడు విడుదల నొందినవారిని “యెహోవాకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి” అని అనేకమారులు అభ్యర్థించెను. ఎందుకు మనకు ఇది జ్ఞాపకము చేయవలసిన అవసరతయున్నది ?
7. కీర్తనాకారుని ప్రకారము, దేవుని యొక్క మంచితనము మరియు ప్రేమను బట్టి మనము దేవునికి కృతజ్ఞతాస్తుతలు చెల్లించవలసిన కొన్ని మార్గములు ఏమిటి (22, 23 వ॥లు) ?
8. జీవితములో వచ్చు ఎత్తుపల్లాలను గూర్చి 33–42 వ॥లు ఏమి బయలుపరచెను ?
9. కీర్తనాకరుడు 43 వ॥నందు ముగించెను : “బుద్ధిమంతుడైనవాడు ఈ విషయమును ఆలోచించును”. ఎటువంటి సంగతులను మనము ఆలోచించవలెనని ఆయన కోరుచున్నాడు ?
10. ఈ లేఖనభాగములోని ప్రజలు దేవుని జవాబుకొరకు అరచుట చూచుట ఎట్లు నీకు మంచి ఫలము మరింత వాస్తవమగును ?
11. ఈ కీర్తనలో చూచించిన దేవుని యొక్క మంచితనమును ఎన్ని విధములుగా నీవు అనుకరించ గలవు?

**దేవుని యొక్క మంచితనము మరియు శాశ్వతమైన ప్రేమను బట్టి ఆయనకు కృతజ్ఞతాస్తుతులు. నీ యొక్క జీవితములో మంచితనము అను ఫలము వృద్ధిచెందునట్లు నీకు సహాయము చేయుటకు ఆయనను అడుగుము.**



**విశ్వాస్యత** Faithfulness

**లేఖనభాగము : 2దిన వృ. 2:1–30**

1. ఈ లేఖనభాగము యొక్క వివరణయందున్నవి పూరించుటకు మీయొక్క ఆలోచనను ఉపయోగింపుము. ఇప్పుడు 1–13 వ॥ల యందు మీరు చూచినవి (సందర్భము, పరిస్థితి, ప్రజలు మరియు మొదలగునవి) వివరింపుము.
   14–19 వ॥ల యందు
   20–30 వ॥ల యందు
2. 3–4 వ॥ల యందు మిమ్మును మీరు ఒక ఇశ్రాయేలీయునిగా ఊహించుకొనుము, ఎట్లు నీవు అనుభూతిచెందుదువు ?
3. యెహోషాపాతు యొక్క ప్రార్థనను పరిశీలింపుము (6–12 వ॥లు). దేవుని యొక్క సహాయము కొరకు ఏ ప్రాతిపదికమీద ప్రార్థించెను ?
4. దేవునిపై గల యెహోషాపాతు అభిప్రాయము ఎట్లు అతనిని ప్రోత్సహించెను మరియు శ్రమలలో దేవునిని విశ్వసించుటకు ప్రజలు ఎట్లు సహాయము చేసెను ?
5. యెహోషాపాతు ప్రార్థనకు దేవునియొక్క జవాబును ఇప్పుడు ఆలోచింపుము (14–17 వ॥లు). ప్రవక్తయొక్క మాటలు ప్రజలయొక్క విశ్వాసమునకు ఎట్లు అవసరమైయున్నవి ?
6. ఆయన యొక్క సందేశమును ప్రజలు విశ్వసించుటకు ఋజువు యేమైయున్నది (18–21 వ॥లు)?
7. సమస్యల మధ్యలో నీవు ఎప్పుడైనను దేవునిని స్తుతించితివా – జవాబు వచ్చుటకు ముందు ? ఎందుకో లేదా ఎందుకు కాదో వివరింపుము.
8. “అత్యధికమైన సైన్యమును చూచితిని ఒక స్థలమునందు” ఎట్లు నీవు గురియగుదువు (24 వ॥).
9. ప్రజలపై దేవుని నమ్మకము యొక్క ఫలితములను వివరింపుము (25–30 వ॥లు).
10. ఈ లేఖనభాగములోని యెహోషాపాతు యొక్క ఉదాహరణ నుండి మరియు యూదా ప్రజల నుండి విశ్వాస్యతను గూర్చి మనము యేమి నేర్చుకొందుము ?
11. దేవుని విశ్వాస్యతపట్ల మనకు వున్న జాగ్రత్త ఇతరులతో మనము వ్యవహరించు పద్ధతిని ఎట్లు ప్రభావము చూపును ?

**గతకాలములో నీ మీద దేవునియొక్క నమ్మకత్వమును తలంచుకొని దేవునికి కృతజ్ఞతలు చెల్లించుటకు సమయమును వెచ్చించుము. ఇప్పుడు నీ జీవితములోని ఆయన యొక్క జోక్యమునుబట్టి దేవునిని కీర్తించుము. ఆయనపట్ల మరియు ఇతరులపట్ల నమ్మకత్వమును వృద్ధిచేయుమని దేవునిని అడుగుము.**

నోట్సు :

## Bibliography

Barclay, William. *Flesh and Spirit: An Examination of Galatians 5:19-23*, Grand Rapids, Michigan: Baker Book House, 1976.

Copeland, Mark A. *Sermon Outlines Based on Galatians 5:21-23,* http://executableoutlines.com.

Foster, Eddie. *Fruit of the Spirit,* www.lifehopeandtruth.com.

Morrisson, James L. *Fruit of the Spirit,* www.scriptureinsights.com.

Offner, Hazel. *Fruit of the Spirit*, Downers Grove, Illinois: InterVarsity Press, 1999.

Taylor, Gene. *Fruit of the Spirit—The Nature of God,* www.expositorysermonoutlines.com.